# నిజం చెప్తాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 11-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:240 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## మళ్లీ ఆగిన మ్యాచ్..

వర్షం నిలిచిపోవడంతో మొదలైన ఆట రెండు ఓవర్ల తర్వాత మరోసారి ఆగిపోయింది. ప్రస్తుతం 16.4 ఓవర్లకు భారత్ నాలుగు వికెట్లు నష్టపోయి 52 పరుగులు చేసింది. క్రీజ్‌లో కేఎల్ రాహుల్ (3), అక్షర్ పటేల్ (14) ఉన్నారు. ఇప్పటికే మ్యాచ్‌ను 35 ఓవర్లకు కుదించిన అంపైర్లు.. తాజాగా మళ్లీ వర్షం కురుస్తుండడంతో మరోమారు ఓవర్లను కుదించాల్సిన పరిస్థితి నెలకొంది.

# సర్వేయర్లు బాధ్యతగా ఉండి రైతులకు సాయం చేయాలి

- బీఆర్ఎస్ ఓటమికి ధరణి చట్టమే కారణమన్న సీఎం రేవంత్
- కొంతమంది దొరల కోసమే ధరణిని తెచ్చారని తీవ్ర ఆరోపణ
- ధరణిని రద్దు చేసి భూ భారతిని తీసుకొచ్చామని వెల్లడి
- ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్న ముఖ్యమంత్రి
- బీఆర్ఎస్ ఓటమికి అసలు కారణం అదే
- సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్19,**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి ధరణి చట్టమే ప్రధాన కారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఒక్క చట్టం వల్లే బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సర్వేయర్లకు లైసెన్సుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కొంతమంది దొరలు భూములపై పెత్తనం చెలాయించేందుకే గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ పార్టీ గెలుపునకు చాలా కారణాలు ఉండవచ్చని, కానీ బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ధరణి మాత్రమే కారణమని ఆయన అన్నారు. తాము అధికారంలోకి వస్తే ధరణి నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని గుర్తుచేశారు. ఆ మాట ప్రకారమే, అధికారం చేపట్టిన వెంటనే ధరణిని రద్దు చేసి 'భూ భారతి' అనే కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వివరించారు. ఉద్యోగ నియామకాల విషయంలోనూ గత ప్రభుత్వంపై సీఎం విమర్శలు గుప్పించారు. వారి హయాంలో టీజీపీఎస్సీ ఓ పునరావాస కేంద్రంగా మారిందని, ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో లీక్ అయ్యేవని ఆరోపించారు. కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. కొందరు కావాలనే కోర్టుల్లో కేసులు వేసి నియామక ప్రక్రియను అడ్డుకుంటున్నారని, అయినప్పటికీ న్యాయపోరాటం చేసి అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. త్వరలోనే గ్రూప్-3, గ్రూప్-4 నియామకాలు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, లైసెన్సులు పొందిన కొత్త సర్వేయర్లను సీఎం అభినందించారు. చరిత్రలో భూమి కోసమే ఎన్నో యుద్ధాలు జరిగాయని, సర్వేలో చిన్న తప్పు జరిగినా ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. సర్వేయర్లందరూ బాధ్యతాయుతంగా పనిచేసి, రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు. తెలంగాణ అభివృద్ధిలో యాదవులకు సముచిత స్థానం కల్పించడంతో పాటు, వారికి రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించేందుకు తన ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా యాదవ సోదరులు ఎదురుచూస్తున్న సదర్ ఉత్సవాన్ని తమ ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా గుర్తించిందని ఆయన ప్రకటించారు.






## ఆర్టీఏ చెక్‌పోస్టులపై ఏసీబీ మెరుపు దాడులు

- సంగారెడ్డి, కొత్తగూడెం, కామారెడ్డి సహా పలు జిల్లాల్లో ఏకకాలంలో సోదాలు
- బోరాజ్ చెక్‌పోస్టులో రూ. 1,26,000 అక్రమ నగదు స్వాధీనం
- వివిధ ప్రాంతాల్లో ప్రైవేట్ వ్యక్తుల నుంచి కూడా భారీగా నగదు సీజ్

**హైదరాబాద్,అక్టోబర్19,**

దీపావళి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకుని ఆర్టీఏ చెక్‌పోస్టుల వద్ద అక్రమ వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రంగంలోకి దిగారు. తెలంగాణ వ్యాప్తంగా పలు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులపై శనివారం రాత్రి నుంచి ఆదివారం వరకు ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో పలుచోట్ల లెక్కల్లో చూపని భారీ మొత్తంలో నగదును స్వాధీనం చేసుకున్నారు. సంగారెడ్డి జిల్లాలోని మద్గి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులతో పాటు ఆదిలాబాద్, కామారెడ్డి, కొమరం భీం జిల్లాల్లోని పలు ఆర్టీఏ చెక్‌పోస్టుల వద్ద ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.

## పాక్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య కాల్పుల విరమణ

- పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య తక్షణ కాల్పుల విరమణ ఒప్పందం
- ఖతార్ మధ్యవర్తిత్వంతో దోహాలో ఫలించిన ఇరు దేశాల చర్చలు
- వారం రోజులుగా సరిహద్దుల్లో కొనసాగిన తీవ్ర ఘర్షణలకు ఫుల్ స్టాప్

**హైదరాబాద్,అక్టోబర్19,**

సరిహద్దుల్లో వారం రోజులుగా తీవ్ర ఉద్రిక్తతలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాలు ఎట్టకేలకు శాంతి బాట పట్టాయి. ఇరు దేశాల మధ్య తక్షణ కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరినట్లు ఖతార్ విదేశాంగ శాఖ ఈ తెల్లవారుజామున ప్రకటించింది. ఈ ఒప్పందం ద్వారా డజన్ల కొద్దీ మరణాలకు, వందలాది మంది గాయపడటానికి కారణమైన సరిహద్దు ఘర్షణలకు తాత్కాలికంగా తెరపడినట్లయింది. ఖతార్ రాజధాని దోహాలో టర్కీ సహకారంతో జరిగిన ఈ చర్చల్లో ఇరు దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## బీహార్ ఎలక్షన్స్‌కు ఎంఐఎం తొలి జాబితా



బీహార్ అసెంబ్లీ ఎన్నికల రాజకీయాలు వేగంగా మారుతున్న తరుణంలో, అసదుద్దీన్ ఓవైసీ నేతృత్వంలోని ఏఐఎంఐఎం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. ఆదివారం నాడు 25 మంది అభ్యర్థులతో తన తొలి జాబితాను విడుదల చేసింది. అయితే, ఈ జాబితాలో ఇద్దరు హిందూ అభ్యర్థులకు స్థానం కల్పించడం ఆసక్తికరంగా మారింది.





CHE SIGMA HOTEL
LUXURY ROOMS
Plot. 11, Kistareddy Colony, Beside KKR Function Hall, Uppal, Hyderabad - 500039.
Email:de. Uppal@gmail.com
For Queries/ Reservations:
Contact : +91 9014776868




- ఆల్ సభా హోటల్ విజయనగర్ కాలనీ మెహిదీపట్నం,
- మైత్రి హాస్పిటల్ మెహిదీపట్నం,
- అల్ - హిరా స్కూల్ గోల్కొండ ఫోర్ట్,
- అంకుర్ ఆస్పత్రి మెహిదీపట్నం, శ్లోకా ద స్కూల్ గుడిమల్కాపూర్,
- శ్రీ సాయి వీర సర్వీస్ స్టేషన్ రేతిబౌలి,
- ఐ ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆసిఫ్ నగర్ రోడ్ మెహిదీపట్నం,
- ఆజాన్ ఇంటర్నేషనల్ స్కూల్ టోలిచౌకి,
- బేగంబజార్ షిఫ్ మార్కెట్ గంగపుత్ర వెల్ఫేర్ బేగంబజార్ ఫిల్ ఖానా,
- సమ్మర్ ల్యాండ్ జ్యూస్ సెంటర్ మల్లేపల్లి ,
- ఆడమ్ బేకరీ టోలిచౌకి, తక్బీర్ కేఫ్ టోలిచౌకి, జీ షాన్ హోటల్ 7 టూంబ్స్,,
- ప్రభాస్ వికేర్ హెల్త్ క్లినిక్ ప్రైవేట్ లిమిటెడ్ మాసబ్ ట్యాంక్,
- వినోద్ ట్రేడింగ్ కంపెనీ హోల్ సేల్ డీలర్స్ ఫీల్ ఖానా,
- తైబా హోటల్ మాసబ్ ట్యాంక్,
- గోపి హోటల్ జియాగూడ, టప్పాచ బూత్ర పిఎస్.

# తొర్రూరుమండల ఫాస్టర్స్ ఫెలోషిప్ నూతనకార్యవర్గం




తొర్రూరు అక్టోబర్ 19(నిజం చెప్పుతాం) ఫాస్టర్స్ ఫెలోషిప్ తొర్రూరు మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొర్రూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గానికి అధ్యక్షునిగా పాస్టర్ ప్రవీణ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఫాస్టర్ కెవి పీటర్, కోశాధికారిగా పాస్టర్ ధర్మారపు మహేందర్, ఉపాధ్యక్షుడిగా పాస్టర్ ఈనపెల్లి యాకోబు, సంయుక్త కార్యదర్శిగా పాస్టర్ సంతోష్ నాయక్, కార్యవర్గ సభ్యులుగా పాస్టర్ వెల్తూరి తిమోతి, పాస్టర్ భూక్య వెంకన్న నాయక్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ఫాస్టర్ ఫెలోషిప్ తొర్రూర్ మండల శాఖ నూతన కార్యవర్గానికి గౌరవాధ్యక్షుడిగా గుండాల నరసయ్య, ముఖ్య సలహాదారులుగా బిషప్ ధర్మారపు దేవిడ్ రాజు, పాస్టర్ సుకుమార్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బిషప్ ధర్మారపు దేవిడ్ రాజు మాట్లాడుతూ పాస్టర్ ఫెలోషిప్ తొర్రూర్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఆల్మైటీ క్రైస్ట్ సర్వెంట్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడు జి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్మైటీ క్రైస్ట్ సర్వెంట్స్ ఫెలోషిప్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిషప్ ధర్మారపు దేవిడ్ రాజు, బిషప్ ఏ ఆనందరావు, ఫాస్టర్ సిహెచ్ విక్టర్ పాల్, పాస్టర్ పాల్ రాజ్, పాస్టర్ ఏసేపు, తొర్రూరు డివిజన్ కార్యదర్శి కండే దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ర్యాంక్ సాధించిన విద్యార్థికి ఘన సన్మానం



రామగుండం అక్టోబర్ 19, (నిజం న్యూస్) రామగుండం కార్పొరేషన్ 22వ డివిజన్ చైతన్యపురి కాలనీ చెందిన,రేణిగుంట్ల రవికుమార్ లత కుమారుడు రేణిగుంట్ల ప్రిన్స్, ఇగ్నైట్ కాలేజ్ హైదరాబాద్ లో..నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొని,నీట్ 2025 ఇయర్ మెట్స్ లో సీట్ సాధించినందుకు,వారి కాలేజ్ లో ..అతనినీ ఘనంగా సన్మానించారు22వ డివిజన్ చైతన్యపురి కాలనీ లో..మొట్ట మొదట మెడికల్ సీట్ సాధించి, రేణిగుంట్ల ప్రిన్స్ కు శుభాకాంక్షలు తీసుకొనీ, నీట్ 2025 ఇయర్ వెట్స్ లో సీట్ సాధించినందుకు, వారి కాలేజీలో..సన్మానం జరిగింది.మన కాలనీ లో మొట్ట మొదటి మెడికల్ సీట్ సాధించిన రేణిగుంట్ల ప్రిన్స్ కి కాలనీవాసులు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు ఇబ్బంది కలిగిస్తే ఊరుకోం... ఎంబి బాలకృష్ణ



జడ్చర్ల అక్టోబర్ 19 (నిజం చెపుతాం)
ఉదండాపూర్ జలాశయం కొరకు చేసిన భూశేకరణలో అక్రమాలు జరి గాయని అందుకు రైతులు బాద్యు లని,ఆనాటి రెవిన్యూ అధికారులు కూడా బాధ్యులని అందరితో రికవరీ చేయాలని అందరికీ నోటీసులు ఇచ్చినట్లు పత్రికలలో చూశాం , అక్ర మాలు జరిగాయని దాదాపు 3 కోట్ల రూపాయలు రికవరీ చేస్తా మని ఆస్తులు జప్తు చేస్తామని పేర్కొన్నారు,ఏ తప్పు జరిగినా మొట్టమొదలు రెవెన్యూ అధి కారులది, తరువాత రాజకీయ నాయకులది, రైతులు అమా యకులు నిరక్షరాస్యులు, అది కారులు అమాయకులు కారు కదా,రికవరీ చేసి ఏ శిక్ష వేసినా రెవెన్యూ అధికారులనే బాద్యు లను చేయండి, రికవరీ కూడా తప్పు చేయించిన రెవెన్యూ సిబ్బందినే బాధ్యులని చేసి వారు ఏ హోదాలో ఉన్నా స స్పెండ్ చేసి,ఇంక్వైరీ చేయిం చాలి, రిటైర్ అయితే పిన్షన్ నుండి రికవరీ చేయాలి, లేదంటే పెన్షన్ ఆపేయాలి, లేకుంటే లాక్కెళ్లి జైల్లో పెట్టండి కానీ రైతులు ముందే అన్నిరకాల ఇబ్బందు ల్లో వున్నారు రైతుల జోలికి అధికారులు రావద్దని విగ్గప్తి చేస్తున్నాం.ఈ విషయంలో రైతులకు ఏ విధంగా ఇబ్బంది జరిగినా ఊరుకునే పరిస్థితి లేదని రెవిన్యూ పైఅధికారు లకు పత్రికా ముఖంగా విన్నవి స్తున్నాం,

# అభివృద్ధి పనులతో నగరం కొత్త రూపు..





**- శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాగూర్**

రామగుండం అక్టోబర్ 19, (నిజం న్యూస్)అభివృద్ధి పనులతో నగరం కొత్త రూపు సంతరించుకుంటున్నదని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు.నగరంలో వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంఖు స్థాపన చేశారు.జనగామలో నిర్వహించిన కార్యక్రమంలో..ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ.197.5 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను శిలా ఫలకం ఆవిష్కరించిన, అనంతరం ఆయన మాట్లాడుతూ...బొగ్గు గనుల కోసం సారవంతమైన భూములను త్యాగం చేసిన జనగామ ప్రాంతాన్ని సింగరేణి సంస్థ నిర్లక్ష్యం చేయడంతో.. అభివృద్ధిలో వెనుక పడి పోయిందని అన్నారు.తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత జనగామ గ్రామంలో అభివృద్ది పనులకు శ్రీకారం చుట్టామని అన్నారు.చారిత్రక ప్రాధాన్యం కలిగిన జనగామ త్రిలింగ రాజ రాజేశ్వర స్వామి ఆలయ%శీ% శిధిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో..గతంలో ఉన్న విధంగా పునర్నిర్మించి తీరతానని అన్నారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో కలిసి, తాను చేసిన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి సుమారు..పది కోట్ల రూపాయలు ఆలయ అభివృద్ధికి మంజూరు చేసినప్పటికీ,పురావస్తు శాఖ ద్వారా..పనులు జరగవల్సిఉన్నందున కొంత జాప్యం జరుగుతున్నదని అన్నారు.ఆలయాన్ని చేరుకోవడానికి ఉన్న మూడు మార్గాలను వెడల్పు చేయడానికి గ్రామస్తులు సహకరించాలని అన్నారు.గుళ్ళ జనగామ గా పేరున్న గ్రామానికి మునుపటి ఖ్యాతి తీసుకువస్తానని అన్నారు.ఆ తరువాత ఇందిరానగర్ లో.. నిర్వహించిన కార్యక్రమంలో ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ.193.75 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శిలా ఫలకం ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... మురికివాడగా పేరున్న ఇందిరా నగర్ లో తాము చేపట్టిన అభివృద్ది పనులతో సకల వసతులు సమకూరి అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రణాళికా బద్దంగా అభివృద్ది కొనసాగుతున్నదని అన్నారు.అనంతరం మాతంగి కాలనీలో నిర్వహించిన కార్యకతరమంలో భవానీ నగర్,విజయ్ నగర్ తదితర ప్రాంతాల్లో ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ. 181.75 లక్షలతో.. చేపట్టనున్న అభివృద్ది పనులకు శిలా ఫలకం ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా మాట్లాడుతూ,దీపం కింద చీకటిగా ఉన్న,మాతంగి కాలనీ, ఖాజిపల్లి ప్రాంతాలకు కొత్త వెలుగులు తీసుకువచ్చామని అన్నారు.తరచుగా.. ప్రమాదాలు జరిగే ఈ ప్రాంతంలో రోడ్డు వెడల్పు,డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేసి అరికట్టగలిగామని అన్నారు.రెండేళ్ల కాలంలో ఈ డివిజన్ లో నాలుగు కోట్ల రూపాయలు వెచ్చించి, అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. డివిజన్ ప్రజల అభ్యర్థన మేరకు,మరో రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు.మరో వారం రోజుల్లో ఈ డివిజన్ లో పాద యాత్ర చేస్తూ.. సమస్యల పరిష్కారానికి చర్య తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి)జె.అరుణ శ్రీ మాట్లాడుతూ... చేపట్టిన అభివృద్ధి పనులను ఎం ఎల్ ఎ ఆదేశాల మేరకు వేగంగా,నాణ్యత తో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.ప్రజలు కూడా నగర పాలక సంస్థకు సహకరించి ఇంటిని శుభ్రంగా ఉంచుకున్న రీతి లోనే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో..నగర పాలక సంస్థ ఎస్ ఇ గురువీర,ఇ ఇ లు రామన్,శివానంద్,తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్,ధాతు శ్రీనివాస్,ముస్తాఫా,బాల రాజ్ కుమార్,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# డిజిటల్ మీడియా జర్నలిస్టుల సంఘ కమిటీ ఎన్నిక



తొర్రూరు టౌన్ అక్టోబర్ 19(నిజం చెప్పుతాం) పట్టణ కేంద్రంలోని డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమావేశ%శీ% స్థానిక విశ్రాంతి భవనంలో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షులు వెల్తూరి పూర్ణచందర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో మీడియా తొర్రూరు మండల కమిటీ ఏర్పాటు చెయ్యడం జరిగింది.అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి వేర్పుల మహేష్, కోశాధికారిగా ధరావత్ రాజేందర్, ఉపాధ్యక్షులు పొన్నోజు యశ్వంత్, సహాయ కార్యదర్శి పొడకంటి శేఖర్, కార్యవర్గ సభ్యులు పబ్బోజు భరత్ కుమార్,మంగళపల్లి నాగరాజు, పున్నం సారయ్య,కొండ్లె ఉమేష్,ఎండి బషీర్ ఆరూరిరవి,కుంభం మహేష్ కుమార్ గౌడ్ ల ను కమిటీగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో ఎండి రహీం రాయిశెట్టి ఉపేందర్ కే. శ్రీకాంత్ మడిపెద్ది కార్తీక్,పల్లె దేవేందర్,ఎం శ్రీనివాస్,ఎర్రుపుల రమేష్,కే.రమేష్, జే.వాసు, టి.హరీష్,ఓ.సైదులు,వి.మహేందర్, రాపోలు శ్రీనివాస్ నాళం శ్రీనివాస్ మొత్తం 25 మంది విలేకర్లు పాల్గొన్న సమావేశం కమిటీను ఎన్నుకొని,విధి,విధానాలు, రూపొందించుకోవడం జరిగింది. ప్రజలకు వార్తలు చేరవేయడం లో డిజిటల్ మీడియా ముందంజలో ఉంటామని అన్నారు.

# లింగంపేట్ గ్రామస్థురాలు డీఎస్పీ దాసరి సౌమ్యకు ఘన సన్మానం...



జడ్చర్ల అక్టోబర్ 19 (నిజం చెపుతాం) జడ్చర్ల మండలానికి చెందిన లింగంపేట్ గ్రామస్థురాలు దాసరి సౌమ్య గ్రూప్-1 పరీక్షల్లో డీఎస్పీ పోస్టుకు ఎంపిక కావడంతో లింగంపేట్ మరియు కోడుగల్ గ్రామ ప్రజలు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సౌమ్య మరియు తల్లిదండ్రులు సులోచనరాణి %-% గిరివర్ధన్ దంపతులను అందరూ అభినందించారు. జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ యాదయ్య స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాహెర్ రాష్ట్ర కార్యదర్శి శశిధర్ మాజీ సర్పంచ్ హైమావతివెంకట్ రెడ్డి, నవీన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఇంతియాజ్, అయూబ్ తదితరులు పాల్గొని సౌమ్య సాధన గ్రామ యువతకు స్ఫూర్తిదాయకమని, ఆదర్శమని పలువురు పేర్కొన్నారు. కృషి, పట్టుదలతో ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అభిప్రాయపడ్డారు. కష్టపడి చదివితే ఏ లక్ష్యానైనా సాధించవచ్చు అని ఆమె నిరూపించిందన్నారు. గ్రామస్తులు తిరుపతిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, హ్యూమయన్, వెంకట్ స్వామి గౌడ్, బాలు మహిళలు గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నగర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

**- రామగుండం ఎమ్మెల్యే**
**- ఎవరు ఎన్ని కుట్రలు చేసినా..అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకునేది లేదు..**



రామగుండం అక్టోబర్ 19, (నిజం న్యూస్)గోదావరిఖని:రామగుండం నగర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. గోదావరిఖని బస్టాండ్ సమీపంలో ఇటీవల నిర్మించిన వ్యాపార సంస్థలను ఆయన ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో..ఆయన మాట్లాడుతూ...

గతంలో ఇబ్బడి ముబ్బడిగా ఉన్న,వ్యాపార సంస్థలను తొలగించి ప్రస్తుతం ప్రణాళిక బద్ధంగా వ్యాపార సంస్థలను ఏర్పాటు చేశామన్నారు. అభివృద్ధి విషయంలో.. ఎవరెన్నీ అడ్డంకులు వేసిన ఊరుకునేది లేదన్నారు.కూల్చి వేసే ముందు ప్రతి విషయంలోనూ ప్రభుత్వ అధికారులతో సంప్రదించి ప్రణాళిక బద్ధంగా నిర్ణయం తీసుకుని,అభివృద్ధి పనులు చేసుకుంటూ వచ్చానన్నారు.ఎవరిని బాధ పెట్టాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీకి నాయకులకు లేదని పేర్కొన్నారు. ఇక్కడున్న వ్యాపారులకు ప్రారంభంలో..ఇబ్బందులు అయినప్పటికీ ప్రస్తుతం అభివృద్ధి కనిపిస్తుందని భవిష్యత్తు తరాలకు ఇది ఆదర్శంగా.. మారుతుందన్నారు. అంతేకాకుండా ప్రధాన పట్టణ ప్రధాన చౌరస్తాలో..ప్రత్యేక వ్యాపార సముదాయాలు,ప్రత్యేక విశాలమైన రహదారులు,ఓల్డ్ అశోక్ వద్ద కాంప్లెక్స్,పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద ప్రత్యేక సముదాయం, ఫైవింక్లైన్ ఏరియా,తిలక్ నగర్ లో కాంప్లెక్స్ నిర్మాణాలను చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యాపారులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగల అధ్యక్షులు, సోషల్ మీడియా ఇతరులు ఉన్నారు.

# ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి






జడ్చర్ల అక్టోబర్ 19, (నిజం చెపుతాం) రంగనాయకుల గుట్టలో మిషన్ భగీరథ పైప్‌లైన్ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తక్షణ చర్యమున్సిపాలిటీ లోని పాత బజార్ రంగనాయకుల గుట్ట వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్‌లో 900 ఎంఎం జీరో వెలాసిటీ గ్యాస్‌కెట్లు, స్ప్రింగ్స్ మరమ్మతుల సమస్య తలెత్తి గత రెండు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయిననేపథ్యంలో,శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెంటనే మిషన్ భగీరథ అధికారులను సంప్రదించారు.ప్రజలకు, ముఖ్యంగా పండగ సమయంలో తాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. సమస్య తక్షణమే పరిష్కరించాలంటూ సంబంధిత అధికారులతో సమన్వయం జరిపారు.ఈ సందర్భంగా మిషన్ భగీరథ అధికారులు స్పందించి, ఆదివారం సాయంత్రానికి సమస్యను పరిష్కరించి, నీటి సరఫరా పునఃప్రారంభం చేస్తామని ఎమ్మెల్యే కి తెలిపారు.ఎల్లప్పుడూ ప్రజల సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండే ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి , జడ్చర్ల ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందేలా పర్యవేక్షిస్తున్నారని ఈరోజు సాయంత్రానికి నీటి సమస్య పరిష్కారం అవుతుందని అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో.. పలువురు చేరికలు

**- అంతర్గాం మండలంలోని, నాయకులు**
**- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే**






రామగుండం అక్టోబర్ 19,(నిజం న్యూస్)రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో..అంతర్గాం మండలానికి చెందిన,పలువురు నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతర్గాం మండలం తిరుపతి నాయక్ నేతృత్వంలో..30 మంది కార్యకర్తలు,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి,ఆకర్షితులై,కాంగ్రెస్ పార్టీకి తమ మద్దతు ప్రకటించారు.

ఈ సందర్భంగా..రాజ్ ఠాకూర్ వారికి కండువా కప్పి,స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ.. మనం అందరం కలిసికట్టుగా పనిచేస్తే రామగుండం నియోజకవర్గం మరియు అంతర్గాం మండలంలోని,ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది.పార్టీ బలోపేతం కోసం మీ అందరూ కృషి చేయాలి,అని తెలిపారు.

పార్టీలో చేరిన ముఖ్యులు:
అంతర్గం గ్రామ ఉప సర్పంచ్ ధారవేణి సంతోష్,తమ్మనవేని మణికుమార్,అజయ్, ప్రవీణ్ మరియు ఇతర నాయకులు.

ఈ కార్యక్రమంలో.. మండల అధ్యక్షులు హనుమాన్ రెడ్డి,కంపల్లి సంతోష్,ఎన్ ఎస్ యు ఐ మండల ప్రెసిడెంట్ ప్రశాంత్,అంతర్గాం ప్రాంత ప్రముఖ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు బిజెపిని వదిలేది లేదు





**- మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజ్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 19 (నిజం చెపుతాం)ఆదివారం రోజు రేవల్లి మండలంలోని పాత తండా గ్రామంలో సభావత్ బాలు నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీను నాయక్ శివ నాయక్ నేతృత్వంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ సమక్షంలో వందమంది మహిళలు యువకులకు మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు గారు కండువా వేసి పార్టీలో ఆహ్వానించడం జరిగింది, అంతకుముందు గ్రామంలో నూతన బిజెపి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగ మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు గారు మాట్లాడుతూ నాకు జన్మనిచ్చిన ప్రాంతం వనపర్తి అయితే రాజకీయంగా పునర్జన్మ నిచ్చింది అచ్చంపేటనని చదువు వ్యాపారం రాజకీయాలు అన్నీ కూడా బాల్యం నుండి పోరాటాల ద్వారానే సాధించానని వ్యాపారంలో సంపాదించిన సొంత ఆస్తిని తెలంగాణ ఉద్యమ సమయంలో మంచినీళ్లలా ఖర్చు చేశానని తెలంగాణ ఏర్పాటు తర్వాత పోరాట ఫలితంగానే పరిచయం లేని అచ్చంపేటలో రెండు పర్యాయాలు శాసనసభ్యునిగా సేవ చేశానని బాల్యం నుండే దైవభక్తి జాతీయ భావాలు మెండుగా కలిగిన నేను ఆర్ఎస్ఎస్ శాఖకు వెళ్లే వాడినని కరాటే మాస్టర్ గా ఎందరో యువకులకు ఉచితంగా కరాటే నేర్పించానని పేర్కొన్నారు.ఓటు బ్యాంకు రాజకీయాలకు మారుపేరైన కాంగ్రెస్ పార్టీ ప దళితులు గిరిజనులు ఆదివాసులకు బిజెపి పార్టీ వ్యతిరేకమని ప్రచారం చేస్తూ ఆ వర్గాలను బిజెపికి దూరం చేశారని వాస్తవానికి ఆర్ఎస్ఎస్, బిజెపి లో కుల పట్టింపు లేదని ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు చూపించిన ఆదరాభిమానాలు నిదర్శనమని, ఒక్క అవినీతి మరక లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లాంటి నాయకుడు మూడు పర్యాయాలు ముఖ్యమంత్రి మూడు పర్యాయాలు ప్రధానమంత్రి మరియు ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గార్ల కుటుంబీకులు సాధారణ జీవితం గడుపుతున్నారని స్థానిక ఎన్నికల్లో మా తండ్రి గారిని నిలబెట్టమని జిల్లా బిజెపి నాయకులు అడగడం జరిగిందని కానీ నా లక్ష్యం నా సిద్ధాంతం ప్రకారం వయసు మీద పడిన మా తండ్రిని నిలబెట్టే అవకాశం లేదని తేల్చి చెప్పి తప్పకుండా గోపాల్పేటలో బిజెపి అభ్యర్థిని జడ్పీటిసి గెలిపించి చూపెడదామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిది డా. సోలంకి శ్రీనివాస్ నాయక్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి సీనియర్ నాయకులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు కోశాధ్యక్షులు బండారు కుమారస్వామి జిల్లా కార్యదర్శి మనివర్ధన్ సాగర్ మండల ఇన్చార్జి గంధం ప్రవీణ్ కుమార్ జిల్లా కౌన్సిల్ సభ్యులు నారాయణ యాదవ్ ప్రవీణ్ గౌడ్, ఎస్టీ మోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సభవత్ తిరుపతి నాయక్ ఏదుల మండల అధ్యక్షులు రాము యాదవ్ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి సుగురు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల డిమాండ్లపై సీఎం స్పందన హర్షణీయం

**- ఏపీ ఎన్జీవోస్**



కాకినాడ, అక్టోబర్ 19 (నిజం ప్రతినిధి):దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఏను విడుదల చేయడం, 60 రోజుల్లో హెల్త్ కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించడం, ఆర్టీసీ ఉద్యోగుల ప్రమోషన్‌లపై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ఏపీ ఎన్జీవోస్ మరియు ఏపీ జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.దీపావళి పండుగకు ముందే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించడం, ముఖ్యమంత్రితో మరియు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో జరిగిన స్నేహపూర్వకమైన, గౌరవప్రదమైన, హుందాతన చర్చలు,దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో జరగడం, సంతోషదాయకమని వారు పేర్కొన్నారు.చైల్డ్ కేర్ లీవ్‌పై ముఖ్యమంత్రి చేసిన ప్రకటన మహిళా ఉద్యోగుల్లో ఆనందాన్ని నింపిందని తెలిపారు.హెల్త్ కార్డుల విషయంలో ప్యాకేజీ రేట్లు పెంచడం, జిల్లా ఆస్పత్రుల్లో చికిత్స పరిమితిని రూ.50,000 నుండి రూ.1,00,000కి పెంచడం, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నేరుగా ట్రస్ట్ ఖాతాలో జమయ్యేలా చూడటం, వైద్య సేవల సీలింగ్‌ను రూ.2 లక్షల నుండి రూ.5 లక్షల పైబడేలా పెంచడం, అలాగే ఆరోగ్యశ్రీ (ఈ హెచ్ ఎస్) విధానాన్ని ఇన్సూరెన్స్ మోడల్‌గా మార్చే అవకాశాలను పరిశీలించాలని కమిటీకి ఆదేశించడం ు ఇవన్నీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ముఖ్యంగా పెన్షనర్లలో ఆనందాన్ని కలిగించే నిర్ణయాలుగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జే. ఏ.సి చైర్మన్ మరియు ఏ. పి. ఎన్. జీ. జీ. ఓస్ అసోసియేషన్ అధ్యక్షులు గుద్దటి రామ్ మోహన్ రావు గారు, కార్యదర్శి పేపకయాల వెంకట కృష్ణ గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, జిల్లా నాయకత్వం మట్టపర్తి వెంకటేశ్వర రావు, పాలపర్తి మూర్తి బాబు గారు, సరెళ్ల చంద్ర రావు, కే. వీ. ఎన్. వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిమ్ ఏర్పాటు చేయాలంటూ ఎమ్మెల్యే నానాజీకి వాకర్స్ వినతి



కాకినాడ, అక్టోబర్ 19 (నిజం ప్రతినిధి):
స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో స్థల వివాదంతో తొలగించిన జిమ్ము పరికరాలను తిరిగి ఏర్పాటు చేయాలని కోరుతూ కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీకి వాకర్స్ సంఘ అధ్యక్షులు ఆడబాల రత్న ప్రసాద్ తదితరులు వినతి పత్రాన్ని అందజేశారు. రమణయ్యపేట లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నానాజీకి వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన నానాజీ అధికారులతో మాట్లాడి జిమ్ ఏర్పాటు చేస్తానని హామీని చ్చారు. ఈ సందర్భంగా అడబాల మాట్లాడుతూ ఉద్యానవన ప్రాంగణంలో స్మార్ట్ సిటీ నిధులతో మెయిన్ గేటు వద్ద ఒక జిమ్, అన్న క్యాంటీన్ వద్ద మరొక జిమ్ ఏర్పాటు చేశారన్నారు. అన్న క్యాంటీన్ వద్ద గల జిమ్ వద్ద మహిళలంతా వ్యాయామం చేస్తుంటారని అన్నారు. ఇటీవల సరిహద్దుదారునితో నగరపాలక సంస్థ కు ఏర్పడిన వివాదం వలన న్యాయస్థానాల ఆదేశాలతో జిమ్ము పరికరాలను అచట నుండి తొలగించి స్మార్ట్ సిటీ కార్యాలయానికి తరలించి ఒక మూలన పాడేయడంతో ఎండకు ఎండి వానకు తడుస్తూ తుప్పు పడుతున్నాయన్నారు. ఉద్యానవనంలోనే ఎక్కడో ఒకచోట వాటిని అమర్చే అవకాశం ఉన్నా వాటిని అమర్చకుండా తరలించారన్నారు. ఆ జిమ్ము పరికరాలను మహిళల సౌలభ్యం కోసం వేరొక ప్రదేశంలో అమర్చమని ఎమ్మెల్యే నానాజీకి వినతిపత్రాన్ని అందజేసినట్లు అడబాల తెలిపారు. బిజెపి నాయకులు రంభాల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రసాద్ నాయుడు తదితరులు వినతి పత్రాన్ని అందజేసిన వారిలో ఉన్నారు.

# దీపావళి పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి -మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో...అక్టోబర్ 19 నిజం చెపుతాం న్యూస్...రాష్ట్రంలోని ప్రజలకు,కార్మికులందరికీ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.మనిషి తనలోని మూర త్వాన్ని,అజ్ఞానాన్నితొలగించుకుని జ్ఞాన దీపాలను వెలుగించు కోవాలనే తాత్వికతను దీపావళి పండుగ మనకు అందిస్తుందని ఆయన ఒక సందేశం లో పేర్కొన్నారు.జీవితమంటేనే చీకటి వెలుగుల సమాహారమని, దీపావళి నేర్పే పాఠం ఇదేనని ఆయన తెలిపారు.ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని వెలుగుల పండుగ తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని వాసంశెట్టి సుభాష్ ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే ప్రజలు, కార్మికుల జీవితాల్లో వెలుగు జిలుగులు వచ్చాయని ఆయనపేర్కొన్నారు.జీవితం కష్టసుఖాల కలబోత, చీకటి వెలుగుల విరిపూత కష్టాల్లోనూ సుఖాన్ని కలగనడం ఆశాజీవుల లక్షణం. ఇదే చిమ్మ చీకట్లను వెలిగించే దివ్య దీపావళి చెబుతున్న సందేశమని సుభాష్ తెలియ జేశారు.

# కృతజ్ఞతలు తెలిపిన ఎస్ఈజెడ్ భూముల రైతులు

**– ఉపముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం**



యూ కొత్తపల్లి మండలం ( నిజం రిపోర్టర్) అక్టోబర్ 19 ఆదివారం పిఠాపురం నియోజకవర్గం యూ.కొత్తపల్లి మండలం కొనపాప పేట గ్రామంలో రైతులందరితో కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు.కాకినాడ ఎస్ సి జె రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కాకినాడ ఎస్ ఈ జె భూములు తిరిగి రైతులకు రిజిస్ట్రేషన్స్ చేస్తున్న శుభ సందర్భంగా రైతులందరూ తరపున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ సుమారు 1500 మంది రైతులు కలిసి పవన్ కళ్యాణ్ గారికి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు మరియు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు మాజీ శాసనసభ్యులు శ్రీ పెండెం దొరబాబు పాల్గొని పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు కూటమి నాయకులు తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం రైతులందరికీ భోజనాలు ఏర్పాటు చేసి కేరింతల నడుమ డి జే డప్పులతో ఆనందోత్సవాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా మా భూములు తీసుకున్న ప్రభుత్వాలు.. ఎన్ని ప్రభుత్వాలు మారిన మాకు ఇవ్వకపోవడం గత ఎన్నికల హామీల్లో జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపలనే మా భూములు రిజిస్ట్రేషన్ చేయించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు

# మెగా డీఎస్సీలో సెలెక్టయిన ఉపాధ్యాయులను సత్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. అక్టోబర్ 19..నిజం చెపుతాం న్యూస్....అనపర్తి నియోజకవర్గ పరిధిలో మెగా డి.ఎస్.సి లో ఎంపికైన నూతన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదివారం అనపర్తిలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ... అత్యంత సమర్ధవంతంగా డి. ఎస్. సి. నిర్వహించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందని పేర్కొన్నారు. పారదర్శకంగా డీఎస్సీ పరీక్ష నిర్వహించి విద్యాశాఖమంత్రి నారా లోకేష్ అందరి మన్ననలు పొందారని కొనియాడారు. తొలి సంతకాన్ని సీఎం చంద్రబాబు డి.ఎస్.సి నిర్వహణ ఫైల్ పై పెట్టడం హర్షణీయమని పేర్కొన్నారు.ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం డి. ఎస్ సి. నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు నైతిక విలువలు నేర్పడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అన్నారు. మన సంస్కృతి అత్యంత ఉన్నతమైనదని స్పష్టం చేసారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధికి సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వ పటిమతో అభివృద్ధికి కొత్త బాటలు వేస్తున్నారని కొనియాడారు. జపాన్ దేశస్తులు సైతం మన దేశ వేదాలను అధ్యయనం చేయటానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. విలువలతో కూడిన విద్యను నేర్పించడానికి ఉపాధ్యాయులు ప్రయత్నించాలని సూచించారు. మన రాష్ట్రంలో వైజాగ్ గూగుల్ తరలి రావడం చారిత్రాత్మక విషయం అన్నారు. అనంతరం నూతన ఉపాధ్యాయులను ఆత్మీయంగా సత్కరించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే నల్లమిల్లి హయాంలో అభివృద్ధి పథంలో చంద్రేడు గ్రామం



తూర్పుగోదావరి జిల్లా (రంగంపేట)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... అక్టోబర్ 20..నిజం చెపుతాం న్యూస్... అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హయాంలో రంగంపేట మండలం సెంట్రల్ ముఖచిత్రం పూర్తిగా మారిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.2014 లో మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గ్రామాన్ని అప్పట్లో అభివృద్ధి బాట పట్టించారు. మరలా ప్రస్తుతం అనపర్తి ఎమ్మెల్యేగా గ్రామానికి అధిక నిధులు కేటాయించి గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గడచిన 16 మాసాల కాలంలో ఎమ్మెల్యే నల్లమిల్లి మూడు దఫాలుగా 10 సిసి రోడ్ల నిమిత్తం 41 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు స్థానిక కూటమి నాయకులు తెలిపారు.మొదట విడతలో 15 లక్షలు, రెండవ విడతలో 16 లక్షలు, మూడవ విడతలో 10 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగేగ్రామంలో ఐదు గోశాలల నిర్మాణాలకు నిధుల మంజూరు కాగా ఇప్పటికే రెండు గోశాలలు పూర్తి అయినట్లు మరో మూడు నిర్మాణాలకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు.పశువుల కోసం 33000 రూపాయలతో నీటి తొట్టె నిర్మాణం జరిగిందన్నారు.2014–19 హయాంలో మంజూరై నిర్మాణ దశలో ఉండి అనంతరం ప్రభుత్వం మారిపోవడంతో అసంపూర్ణంగా వదిలేసిన స్కూలు బిల్డింగ్ నేడు తిరిగి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చొరవతో పూర్తయిందని పేర్కొన్నారు.అలాగే ఎమ్మెల్యే నల్లమిల్లి కృషితో దొంతమూరు– పెదరాయవరం బిటి రోడ్డు పూర్తయి, ఆ రహదారి చంద్రేడు గ్రామం మీదుగా వెళ్ళడంతో గ్రామానికే కొత్త కళ వచ్చిందని గ్రామస్తులు సంబర పడుతున్నారు.త్వరలో మరిన్ని రోడ్లను సిమెంటు రోడ్లుగా మార్చడంతో బాటు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రణాళికలు శబ్దం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులంతా ఎమ్మెల్యే నల్లమిల్లికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. తనదైన మార్కుతో గ్రామాన్ని అభివృద్ధి బాట పట్టించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నాయకత్వానికి జై కొడుతున్నారు.

# శేరిలింగంపల్లి ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మారబోయిన రవియాదవ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ నరకాసురుని వధతో మనలోని నెగిటివిటి పేలిన తప్పాసులాగా వెళ్ళిపోతూ. వెలిగే దీపంలా పాజిటివిటి మనలో ఎల్లప్పుడూ వెలుగుతూ, ఆ ధనలక్ష్మి కృపా కటాక్షాలు మనందరిపై ఉండాలని కోరుతూ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మారబోయిన రవియాదవ్. వారితోపాటు శుభాకాంక్షలు తెలిపిన వారిలో డివిజన్ సీనియర్ నాయకులు కె ఎన్ రాములు, గడ్డం శ్రీనివాస్, వడ్డె శ్రీనివాస్, వాకిటి శంకర్, గుడాల జంగయ్య, మరోజు పవన్,సాయి నందన్ ముదిరాజ్, రాజుగౌడ్, దివ్య, నిరూప, కొండకల్ శ్రీనివాస్ గౌడ్, మున్నా, గంగాధర్ గౌడ్, సత్తిగౌడ్, నవీన్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, రమేష్, రవి, సీనియర్ నాయకులు డివిజన్ ప్రజలు ఉన్నారు.

## గురుకుల పాఠశాలల పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులకు ఏపీ హైకోర్టులో స్వల్ప ఊరట

ఆంధ్రప్రదేశ్‌లోని బాలయోగి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులకు ఏపీ హైకోర్టు స్వల్ప ఊరట కల్పించింది. ఈ ఉపాధ్యాయులను విధులనుంచి తొలగించరాదని, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు వారికి ఉద్యోగాల్లో ఎటువంటి ఆటంకం కలిగించవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ న్యాపతి విజయ్ ఈ కేసును విచారించారు. సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి, గురుకుల విద్యా సంస్థల సొసైటీ కార్యదర్శి, వివిధ జిల్లాల కోఆర్డినేటర్లు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లకు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 17కి వాయిదా వేసింది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## పేద ప్రజల ఆరోగ్య భద్రతకు సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు

**- చల్లంపల్లి లో ముగిసిన సుంకిరెడ్డి ఉచిత వైద్య శిబిరం**
**- 300మందికిపైగా ఉచిత వైద్య పరీక్షలు పూర్తి**



నిజం చెబుతాం అక్టోబర్ 19 (కడ్తాల్) పేద ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా మండల పరిధి లోని చల్లంపల్లి గ్రామంలో ఆదివారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిఏర్పాటు చేసిన 5 వ ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది.ఈ శిబిరంలో,చల్లంపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొనగా,300 మందికిపైగా విజయవంతంగా వైద్య పరీక్షలు చేయించుకొని ,నిపుణులైన వైద్యుల బృందంతో వారి రిపోర్ట్ మేరకు తగు సలహాలు,సూచనలతో పాటు

సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన ఆర్గానిక్ హెల్త్ కిట్స్ స్వీకరించారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ నిరుపేద ప్రజల ఆరోగ్యం పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, అందులో భాగంగానే ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామంలో కూడా ఉచిత ప్రాథమిక వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలతో ప్రతి కుటుంబానికి అందుబాటులోకి వెళ్తున్నామని తెలియజేశారు. చల్లంపల్లి గ్రామంలో మా 5వ హెల్త్ క్యాంప్ నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు.మా ఉచిత మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్విరామంగా కొనసాగుతాయని తెలియజేశారు. అదేవిధంగా గ్రామస్తులు మా ఆరోగ్య పరిరక్షణకు దృష్టిలో ఉంచుకొని మా గ్రామంలో ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి,ఆర్గానిక్ హెల్త్ కిట్స్ కూడా అందజేశారని,ప్రజల ఆరోగ్యం పట్ల విజన్ తో కూడిన కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో,స్థానిక నాయకులు చల్లా సురేందర్ రెడ్డి,చల్లా మాధవ రెడ్డి,గోసుల తిరుపతి రెడ్డి,పర్వతాలుయాదవ్,నాయిని నరేందర్,చల్లా అమర్నాథ్ రెడ్డి,మాలే శ్రీశైలం గౌడ్,గడ్డం వెంకటేష్,మర్ల శ్రీశైలం యాదవ్,పోతుగంటి అశోక్, మాలే రాములు గౌడ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- మా బోథ్ నియోజకవర్గ ప్రజల ప్రధాన పంటలలైనపత్తి**
**- సోయా,మొక్క జొన్న, శనగ,వేరు శనగ పంటలకు కూడా బోనస్ ఇవ్వాలి**



బోథ్ అక్టోబర్ 19,(నిజం చెపుతాం) : బోథ్ మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ రైతుల మీద ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అని అన్నారు మొక్క జొన్న తో పాటు సోయాబిన్ మరియు పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి అని అన్నారు. కిషన్ కపాస్ యాప్ ద్వారా రైతులకు చాలా ఇబ్బందులు వస్తున్నాయి ఆ యాప్ ఇప్పుడే అమలు చేయకుండా క్రమ క్రమంగా యాప్ మొదలు పెట్టాలి అని అన్నారు. చాలా మంది రైతుల వద్ద సెల్ ఫోన్లు లేవు ఉన్న నెట్వర్కులు లేవు కావున ఈ ఒకటి రెండు సంవత్సరాలు పాతపద్ధతి ద్వారానే పత్తి కొనుగోలుచేయాలి అని అన్నారు.అదేవిధంగా రైతులు ఎవరుకూడా దళారులకు పంట అమ్మ మోసపోవద్దు అని అన్నారు. తిరలోనే ఈ ప్రభుత్వంతో పోరాడి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించే విధంగా చేస్తాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులుకార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గ్యార నరసింహ..**



మాడ్గుల అక్టోబర్ 19 (నిజం చెపుతాం): సీఎం సహాయ నిధి పేద ప్రజలకు ఆపద సమయంలో కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స చేయించుకోవడానికి కొండంత అండగా ఉంటుందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గ్యార నరసింహ అన్నారు.మండల పరిధిలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన జేల్ల గంగ భర్త పందుల శ్రీశైలం కు సీఎం సహాయ నిధి నుండి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన 26 వేల రూపాయల సీఎం సహాయనిది చెక్కును రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గ్యార నరసింహ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొనా రు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామి అవ్వాలి

**- ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పూర్తిగా నిర్మూలించాలి**
**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



బోథ్ అక్టోబర్ 19,(నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ బోథ్ రేంజౌసజన్యంతో బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆవు పేడ ప్రమీలాలు (దీపాలు) పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూభాగస్వామి అవ్వాలి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి ప్రకృతితో చేసిన వస్తువులు వాడకాన్ని అలవాటు చేసుకోవాలి అని అన్నారు కేసీఆర్ హయాంలో అటవులకు పునర్జీవం వచ్చింది అని అన్నారు ప్రకృతిని కాపడంలో కేసీఆర్ ప్రభుత్వం మొదటి స్థానంలో ఉన్నది అని అన్నారు పతిఒకరు చెట్లు నాటి వాటిని సంరక్షించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరిక



మాడ్గుల అక్టోబర్ 19 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామానికి చెందిన కలకొండ విక్రం వైఎస్ఆర్ కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ సర్పంచ్ పుష్పలత జంగయ్య యాదవ్,గ్రామ బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో హైదరాబాదులోని తెలంగాణ భవన్ కు తరలి వెళ్ళి కల్వకుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సమక్షంలో మాజీ మంత్రి,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పగడాల రవి, నాయకులు కొప్పుల వెంకటయ్య,జార్జీ రెడ్డి, పబ్బు యాదయ్య, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు జేల్ల శేఖర్ గౌడ్, తుప్పలయ్య, పగడాల శ్రీశైలం, సురిగి శివ, బద్దిరాజు, మామిడి వెంకటయ్య,చిందుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ బాధ్యతలు చేపట్టిన ఎం ఏ లతీఫ్



అక్టోబర్ 19 (నిర్మల్ జిల్లా ప్రతినిధి చెపుతాం) జూబ్లీహిల్స్ ఎన్నికల బాధ్యతలు స్వీకరించిన ఎం.ఏ.లతీఫ్ అల్ ఇండియన్ కాంగ్రెస్ కమిటీ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మైనారిటీ ఇంచార్జి ఎం.ఏ. లతీఫ్ ను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ వార్డు 94 కు ఆబ్జర్వర్‌గా నియమించారు.ఈ సందర్భంగా భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముథోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే భోస్లె నారాయణ్ రావు పాటిల్ వారు ఎం.ఏ. లతీఫ్ కు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ అధిష్టానం అప్పగించిన ఈ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించి, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో మరిన్ని ఉన్నత స్థానాలు అందుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఈ దీపావళి ప్రతి ఇంట్లో వెలుగులు నిండాలి



అక్టోబర్ 19 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)అంధకారాన్ని జయించి వెలుగును ఆహ్వానించే పండుగ దీపావళి

ఈ దీపావళి ప్రతి ఇంట్లో వెలుగు, సంతోషం, శాంతి నింపాలని ఆకాంక్షిస్తున్నాందీపావళి పండుగ సందర్భంగా ప్రజలకు భద్రతా సూచనలు జారీ చేసిన జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఐపీఎస్ ప్రజలందరికీ, పోలీసు అధికారులకు, సిబ్బందికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో శ్రీ లలిత చంద్రమౌళీశ్వర ఆలయ ప్రతిష్ట





**- బాసరలో ఘనంగా చంద్రమౌళీశ్వర ఆలయ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవం**

అక్టోబర్ 19 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం ) :బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో శ్రీ లలిత చంద్రమౌళీశ్వర ఆలయ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవం నిన్నటి నుండి అత్యంత వైభవంగా కొనసాగుతోంది.

శృంగేరి శంకర మఠ పీఠాధిపతి జగద్గురు విధుశేఖర భారతి స్వామీజీ, తన శిష్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, 12 జ్యోతిర్లింగాలు మరియు స్పటిక లింగ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని సుసంపన్నం చేశారు.

ఈ మహోత్సవంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం వారు జగద్గురు విధుశేఖర భారతి స్వామీజీ ఆశీస్సులు పొందారు.

ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పుణ్యమయంగా తీర్చిదిద్దారు.

## గిరిజనుల దండారి పండుగకు హాజరైన డీసీసీ అధ్యక్షులు.





అక్టోబర్ 19 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) సారంగాపూర్ మండలం పెండల్ దరి గ్రామంలో ఆదివారం దండారి పండగ చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గుస్సాడీ వేషధారణలో శ్రీహరి రావు కి ఘన స్వాగతం పలికారు. శ్రీహరి రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని గొండ్ తెగ వారు తమ సంప్రదాయ పండుగ “దండారి”ని ఎంతో ఉత్సాహంగా, ఆచార విశ్వాసాలతో, సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారని,గ్రామంలోని గుస్సాడీ ముత్యాలు, గుస్సాడీ వేషధారణలో ఉన్న యువకులు పల్లె వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారన్నారు. పల్లెలో అంగరంగ వైభవంగా వెలుగులు, సంగీతం, నృత్యాలతో పండుగ వాతావరణం నెలకొందని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు శ్రీ శ్రీహరి రావు పాల్గొని, గుస్సాడీలతో కలిసి నృత్యం చేస్తూ వారిని ప్రోత్సహించారు.గొండ్ తెగ ప్రజల దండారి పండుగ,ఆదివాసీ సాంప్రదాయ, సంస్కృతి, ఐక్యతకు ప్రతీక. ఈ పండుగను తరతరాలుగా కొనసాగించడం మన సమాజ గౌరవానికి సూచిక. ఇలాంటి సాంప్రదాయ పండుగలు సమాజంలో ఐకమత్యం, సంతోషం, ఆనందం నింపుతాయి,” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది,మండల నాయకులు, మధుకర్ దాసరి రమేష్, అడెల్లి ఆలయ ధర్మకర్త భోజన్న, పోతన్న,రాజేశ్వర్ ముత్యం రెడ్డి, పార్ పెల్లి మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పిల్లలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా దండారి ఉత్సవాలు



నేరడిగొండ అక్టోబర్ 19(నిజం న్యూస్, ప్రతినిధి )సోనాల :-ఆదిలాబాద్ జిల్లా సోనాల మండలంలోని పార్డీ.కే గ్రామంలో దండారి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి.ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా జరుపుకునే ఈ దండారి పండుగకు గ్రామంలోని గుస్సాడి బృంద%శీ%, అతిథులుగా వచ్చినటువంటి వేరే గ్రామాల గుస్సాడి బృందాలు,గ్రామ పెద్దలు,యువతీ యువకులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ దండారి ఉత్సవాలు ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలు అని..పూజారులు మాత గంగమ్మ,మహాలక్ష్మీ,దేవతలకు ప్రత్యేక పూజలు చేసి గ్రామ ప్రజలంతా అష్టైశ్వర్యాలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు.అనంతరం గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు.గ్రామంలోని పెద్దలు, మహిళలు,చిన్నారులు, యువతీయువకులు అందరూ ఉత్సవంలో పాల్గొన్నారు.దండారి ఉత్సవాలు గ్రామ ఐక్యతను, ఆదివాసీ సంస్కృతిని ప్రతిబింబించే విశిష్ట వేడుకగా నిలిచాయి.

# ఇచ్చోడ లో మొక్క జొన్నల కొనుగోలు ప్రారంభం

– బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చోడ అక్టోబర్ 19,(నిజం చెపుతాం): మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ పాలమీద చిత్తశుద్ధి లేని ప్రభుత్వం మాకు ఉండడం మన దురదృష్టం అని అన్నారు రబీ సీజన్ వచ్చిన కూడా కొనుగోలు కేంద్రాలను ఇంకా ప్రారమంచపోడం ఏంటి అని అన్నారు రైతుల ఆదాయనీకు గండి కొట్టి దళారుల కడుపు నిపుతున్న ఈ కసాయి కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు నాడు ఇచ్చిన హామీలు మర్చిపోయి రెండు సంవత్సరాల కాలం కాలసేపన చేసింది అని అన్నారు అటు ఎప్పటికీ 50% మంది రైతులకు రుణమాఫీ కాలేదు గత రబీ సీజన్ రైతు భరోసా ఇప్పటివరకు రాలేదు వచ్చే రైతు భరోసా కూడా రైతులకు ఇస్తారో లేదో అనే అయోమయంలో అన్నదాతలు ఉన్నారు అని అన్నారు .ఈ



ప్రభుతానికి రైతుల మీద ప్రేమ ఉంటే గత సీజన్లో ముంచిన రైతు భరోసా మరియు రుణమాఫీ రైతులకు అందించి ఈ ఈసారైనా రైతులకు ఎకరాకు 15 వేలు ఇస్తారన్న హామీ నిరవేర్చాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, అధికారులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిర్గాపూర్ ప్లేయర్ పాఠశాలలో జిల్లా స్థాయి జూడో టోర్నమెంట్





అక్టోబర్ 19:(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) దిలావర్పూర్ మండలంలోని సిర్గాపూర్ ప్లేయర్ పాఠశాలలో 69వ ఎస్.జి.ఎఫ్. నిర్మల్ జిల్లా స్థాయి జూడో టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ అండర్%-%14, 17, 19 విభాగాల బాల, బాలికల కోసం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్.జి.ఎఫ్. కార్యదర్శి ఏ. రవీందర్ గౌడ్, పాఠశాల ప్రతినిధి నరసింహా రెడ్డి, ప్రిన్సిపాల్ సాయికిరణ్, కన్వీనర్ వై. వెంకటరమణ, వ్యాయామ ఉపాధ్యాయులు సాయికిరణ్, రాజు, శ్రీకాంత్, రాణి, శివప్రసాద్ పాల్గొన్నారు.పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

# నిరుద్యోగులు జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి

అక్టోబర్ 19 సూర్యాపేట (నిజం చెపుతాం) మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి నిరుద్యోగులు మెగా జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పట్టణంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వెనుక పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ వద్ద ఇరిగేషన్,కమాండ్ ఏరియా డెవలప్మెంట్,ఆహార,సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారధ్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కరపత్రం ను సూర్యాపేట పట్టణంలో ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడారు.ఈ నెల 25వ తారీఖున జరిగే మెగా జాబ్ మేళా కు సూర్యాపేట నియోజకవర్గం నుండి నిరుద్యోగ యువత ప్రతి ఒక్కరు వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ సాకారంతో ఉద్యోగాల కోసం హైదరాబాద్ వెళ్ళకుండా ఉండాలనే ఉద్దేశంతో 150 ప్రైవేట్ సంస్థలు, 2వేల నుండి 5వేల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. సూర్యాపేటలో 6 డిగ్రీ,3 ఎస్సి,ఎస్టీ,బిసి కాలేజీలు,వివిధ ప్రైవేట్ కాలేజీ యాజమాన్యంతో మాట్లాడి అత్యధిక యువతను జాబ్ మేళాకు తీసుకెళ్తామని



చెప్పారు.ఈ జాబ్ మేళా కు పదవ తరగతి,ఇంటర్,ఐటిఐ,డిప్లమా, డిగ్రీ,ఎంబీఏ,బీటెక్,పీజీ,ఫార్మసీ అర్హతలు కలిగి వయసు18 నుండి 40 సంవత్సరాల వరకు ఉండాలన్నారు.సూర్యాపేట జిల్లా యువతకు ఇది ఒక మంచి అవకాశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ,మాజీ జెడ్పిటిసి చింతమల్ల రమేష్, దండు మైసమ్మ దేవాలయం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, పందిరి మల్లేష్, సాయి నేత, నాగు నాయక్, చిలుముల సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఎక్కడపడితే అక్కడ క్రాకర్స్ అమ్మవద్దు

అక్టోబర్ 19 సూర్యపేట (నిజం చెపుతాం) ఎస్పి నరసింహ ఐపిఎస్, సూర్యాపేట జిల్లాదీపావళి పండుగ పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున పండగ శుభాకాంక్షలు తెలుపుతున్నాను సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు అన్నారు. ప్రజలు సంతోషంగా ఉత్సవాలు జరుపుకోవాలని సంప్రదాయ పండుగలు అందరూ కలిసిమెలిసి నిర్వహించుకోవాలని కోరారు. ఉత్సవాల పేరుతో ఇతరులను ఇబ్బందులకు గురి చేయొద్దని, మహిళలను గౌరవించాలని తెలిపారు. అధికారుల అనుమతి



లేకుండా ఎక్కడపడితే అక్కడ బాణాసంచా విక్రయాలు చేయవద్దు అని కోరారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదకర సంఘటనలను నివారించడంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ గారు పేర్కొన్నారు. బాణాసంచా తయారీదారులు, సరఫరాదారులు, విక్రయదారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలందరూ కలిసిమెలిసి ప్రమాదాలకు దూరంగా ఉంటూ ఉత్సవాలు సురక్షితంగా, శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ గారు కోరారు.

# పాఠశాల విద్యార్థినీలపై ఉపాధ్యాయుడు లైంగిక వేదింపులు

**- ప్రాథమికోన్నత పాఠశాలలో ఆలస్యంగా వెలుగులోకి**

**- పది లక్షలిస్తా రాజీ చేయండి..రెస్టారెంట్లో భేర సారాలు**

**- విచారణను తప్పుదోవ పట్టించేందుకు ప్రణాళిక**

పాలేరు, కూసుమంచి. అక్టోబర్ 19 ( నిజం చెపుతాం న్యూస్ )విద్యార్థుల చేత పెన్ను, పుస్తకం చేతబట్టించి విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు కామాంధుడుగా మారాడు. పాఠశాలకి వచ్చిన విద్యార్థినిలను తల్లితండ్రుల వలే కంటికి రెప్పలా కాపాడుతూ అక్షరాలు నేర్పించాల్సింది పోయి వెకిలి చేష్టలతో వంకర బుద్దుని ప్రదర్శించాడు. కూసుమంచి మండలంలోని ఓ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాఠశాలకు వచ్చే అభం శుభం తెలియని విద్యార్థినిలతో సదరు ఉపాధ్యాయుడు తాకరాని చోట అసభ్యకరంగా తాకుతూ, వెకిలి చేష్టలు చేస్తూ లైంగిక వేధింపులకు గురిచేస్తున్నాడు. ఉపాధ్యాయుడు వికృత చేష్టలను అర్థం చేసుకోలేని అమాయకత్వంతో విద్యార్థినిలు మిన్నకుండిపోయారు. కాగా ఓ విద్యార్థిని ధైర్యం చేసి ఉపాధ్యాయుడు విద్యార్థినిల పట్ల వ్యవహరిస్తున్న ఘోరాన్ని కళ్లకు కట్టినట్లుగా తల్లితండ్రులకు వివరించింది. దీంతో విద్యార్థిని తండ్రి పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులని నిలదీశారు. తోటి విద్యార్థినులు సైతం ఉపాధ్యాయుడు అరాచకా లను బహిరంగంగా పూస గుచ్చినట్టు వివరించారు. తల్లితండ్రులు ఆగ్రహం వ్యక్తం చేయగా ఉపాధ్యాయులు కాళ్ల వెళ్లా పడి విషయాన్ని గోప్యంగా ఉంచారు. ఈ నేపథ్యంలో అప్పటికప్పుడు స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు ప్రధానోపాధ్యాయుడు విషయాన్ని బయటకి పొక్కకుండా గుట్టుగా ఉంచే ప్రయత్నం చేశారు.వర్క్ అడ్జెస్ట్ మెంట్లో ఖమ్మం నగరానికి బదిలీ.విద్యార్థినిల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడిన ఉపాధ్యాయుడు ఇటీవల జరిగిన వర్క్ అడ్జెస్ట్ మెంట్ లో భాగంగా ఖమ్మం నగరంలోని ఓ ప్రభుత్వ పాఠశాలకి బధిలి పై వెళ్లాడు. అంగ బలం, అర్థ బలంతో పాటుగా సామాజిక వర్గం అండదండలు తొడవ్వడంతో పైరవీల ద్వారా గుట్టుచప్పుడు కాకుండా ఈ బదిలీని చేయించుకున్నాడు.జైలు జీవితం గడిపిన మారని బుద్ధి.పాఠశాల విద్యార్థినీలను లైంగికంగా వేధించిన ఉపాధ్యాయుడు గతంలో ఖమ్మం రూరల్ మండలంలోని ఓ పాఠశాలలో పనిచేసే సమయంలో ఇదే విధంగా ప్రవర్తించి కేసుల పాలై, సస్పెన్షన్ కి గురై జైలు జీవితం కూడా గడిపాడు. సస్పెన్షన్ అనంతరం తిరిగి విధుల్లో చేరినప్పటికి ఉపాధ్యాయుడి వంకర బుద్ధి మాత్రం మారలేదు.పది లక్షలు ఇస్తా రాజీ కుదర్చండి.అన్నెం పున్నెం ఎరుగని పాఠశాల విద్యార్థినీలను లైంగికంగా వేధించిన విషయం బట్టబయలు కావడంతో ఈ కేసు నుండి బయట పడేందుకు, సస్పెన్షన్ వేటు పడకుండా కాపాడితే పది లక్షలు ఇస్తా రాజీ కుదర్చండి అంటూ ఉపాధ్యాయుడు బేరసారాలు చేయడం గమనార్హం. ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్ లో ఉన్న ఓ రెస్టారెంట్ లో ఓ ప్రధాన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు,ఓ అధికారి భేటీ అయి ఈ సంఘటన నుండి ఉపాధ్యాయుడుని ఎలా బయట పడేయాలో తలమునకలై ఉన్నారు. విచారణ సమయంలో ఉపాధ్యాయుడుకి అనుకూలంగా, తప్పుదోవ పట్టించే రిపోర్ట్ ఇచ్చేలా దాదాపుగా అన్ని రకాల ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారు.డిఈఓ నే విచారణ చేయాలి.కామ కోర్కెలతో విద్యార్థినిలను వేధించిన ఉపాధ్యాయుడు వ్యవహారం పై జిల్లా విధ్యాధికారిణి స్వయంగా విచారణ చేపట్టి చర్యలు తీసుకొని, విద్యార్థినిలకి న్యాయం చేయాలని తల్లితండ్రులు వేడుకుంటున్నారు.

# లింగట్ల గ్రామంలో దండారి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

## -నిన్ననే జిల్లా కలెక్టర్ తో మాట్లాడా నేడో, రేపో దండారి చెక్కుల పంపిణీ

నేరడిగొండ అక్టోబర్(నిజం న్యూస్, ప్రతినిధి) : నేడు నేరడిగొండ మండలంలోని లింగట్ల గ్రామస్తుల ఆహ్వానం మేరకు దండారి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ సందర్భంగా గ్రామస్తులు, గుస్సాడి సోదరులు, మహిళలు అందరూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలు గొప్పవని భవిష్యత్ తరాలకు వాటిని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు మీకు ఏ అవసరం వచ్చిన తన దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తానని మీరు చూపిస్తున్న ప్రేమ అనురాగాలు ఎప్పటికీ మీకు రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ మల్లేష్,మరో గ్రామ పటేల్ భీం రావు, ఆత్రం లక్ష్మణ్, దేవారి, మహారాజన్, పెందుర్ రెడ్డి మరియు నాయకులు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు,



మాజీ ఎంపీపీ ప్రేమ్ సింగ్, మాజీ బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, సాబ్లే కైలాష్ సింగ్, సాబ్లే కార్తర్ సింగ్, యండి సద్దాం, సాబ్లే కేవల్ సింగ్, ఇందల్ సింగ్, చందర్ సింగ్, సాయిరాం, సర్దార్ సింగ్ ఆత్మ డైరెక్టర్ సాబ్లే అందు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా కుసిని కార్తీక్ ఎన్నిక.

భద్రాచలం అక్టోబర్ 19 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్థానిక ఏఎంసి కాలనీ నందు ప్రజా సంక్షేమ సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించటం జరిగింది.ఈ ముఖ్యఅతిథిగా ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ యువత ప్రజా సంక్షేమ కోసం, ప్రజల హక్కుల సాధన కోసం పోరాటంలో భాగస్వామ్యం కావాలని,యువత తెలుసుకుంటే ఏదైనా సాధించగలరని యువతను ప్రజా సంక్షేమ సంఘం ఉద్యమ నాయకులుగా ప్రోత్సహిస్తుందని అందులో భాగంగానే కుసిని కార్తిక్ నియామకం మండల నాయకుల, కార్యకర్తల ఉమ్మడి నిర్ణయంతో మండల అధ్యక్షులు గా నియమించడం జరిగిందని తెలిపారు. అనంతరం కుసిన కార్తిక్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ సంఘానికి నన్ను నమ్మి మండల అధ్యక్షులు గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కి,జిల్లా అధ్యక్షులకి, అభినందనలు తెలియజేశారు. ప్రజా సంక్షేమ సంఘాన్ని



ముందుకు తీసుకెళ్తంలో నా వంతు కృషి చేస్తానని, సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని న్యాయం కోసమే పోరాడుతానని మనస్సాక్షి గా ప్రతిజ్ఞ చేస్తున్న అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి రాజ్, యేసు, దశం బాబు, రామకృష్ణ, మురికి శ్రీను, భాస్కర్, యేసు, సామెల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు తమ గొంతు కోసిన బిజెపినే నమ్మే కట్టప్పలు

పాలేరు, అక్టోబర్ 19 ( నిజం చెపుతాం న్యూస్ ) బీజేపీ, సిపిఐ, సిపిఎం అండతో నడిచిన సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న వీపీ సింగ్ ప్రభుత్వం 1990ఆగష్టు 7 న బీపీ మండల్ సిఫారసు చేసిన ప్రభుత్వ ఉద్యోగాల్లో ఓబీసీ లకు రిజర్వేషన్ ను ఆమోదిస్తున్నట్లు ప్రకటించిన వెంటనే వీపీ సింగి ప్రభుత్వానికి తన మద్దతు ఉపసంహరిస్తాము. ఈ కుల ఆధారిత రిజర్వేషన్ వలన మెరిట్ కోల్పోతామని ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రభుత్వాన్ని కూల్చేస్తామని బెదిరించింది బీజేపీ.అయినా సరే వెనక్కి తగ్గేదే లేదని ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రకటించడంతో బీజేపీ మద్ధతు ఉపసంహరణతో ప్రభుత్వం కుప్పకూలింది.తర్వాత జస్టిస్ కానియా నేతృత్వంలోని తొమ్మిది మంది జడ్జిల కమిటి 27% ఓబీసీ రిజర్వేషన్ తో 50% పూర్తి రిజర్వేషన్ ను మించకుండా విద్య,ఉద్యోగాల్లో ఇవ్వడం న్యాయమని తీర్పివ్వడంతో 1992నుండి అమల్లోకొచ్చింది.ఇక బిజెపి నవంబర్ 7,1990న ప్రభుత్వానికి మద్ధతు ఉపసంహరించుకునే ముందే బీసీ లకు తమపై వ్యతిరేకత రాకుండా వారి మైండ్ ను డైవర్ట్ చేయడానికి 25 సెప్టెంబర్ ,1990న రామ్ జన్మభూమి రథయాత్ర పేరుతో బీజేపీ , సంఘ్ పరివార్ కలిసి బీజేపీ అధ్యక్షుడు అద్వానీతో దేశం మొత్తం అయోధ్య రాముడు , బాబ్రీ మసీదు అంటూ జనాల్ని మాయ చేసే యాత్ర మొదలెట్టారు.ఇక మతం పేరుతో ఎక్కువ స్ట్రెస్ ఫీలయ్యేది , ఎక్కువ నష్టపోతున్నది బీసీ లే అన్నది సత్యం.ఈ రథయాత్రకు ముందు అయోధ్య లో కూడా రామ్ , రహీమ్ ఏకీ హై ,హమ్ కో ఇస్ సే ఫరక్ నహీ పడ్తా అనే వాతావరణమే ఉండేది.ఇక ఏ రిజర్వేషన్ వలనైతే మెరిట్ పోతుందని బీజేపీ గగ్గోలు పెట్టిందో అదే బీజేపీ 8% జనాభా ఉన్న ఓసీ లకు 8లక్షల ఆదాయం ఉన్నా సరే వారికి 10%రిజర్వేషన్ ను కల్పించింది. ఇలా రిజర్వేషను కల్పించేముందు శబరి మల ఇష్యూ ని ఒక పక్క , కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు చేస్తూ కాశ్మీర్ ను రెండు ప్రత్యేక ప్రాంతాలుగా విడగొడుతూ మరో పక్క , అయోధ్యలో రామమందిరం నిర్మిస్తూ వేరే పక్క ప్రజల్ని ఉద్వేగంలో ముంచి 10% ఓసీ లకు రిజర్వేషన్ కల్పించిందిఅసలు బీజేపీ , వీపీ సింగ్ ప్రభుత్వానికి మద్ధతు ఉపసంహరించకపోయుంటే మండల్ కమీషన్ సిఫారసు చేసిన 40అంశాలు అమల్లోకొచ్చేయి .అలానే ప్రభుత్వ ఉద్యోగాలలో పదోన్నతులతో పాటు అసెంబ్లీ ,పార్లమెంట్ ఎన్నికలలో కూడా రిజర్వేషన్ వచ్చేది.ఇక మొన్నటికి మొన్న ఎస్సీ , ఎస్టి ,బీసీ లకు రిజర్వేషన్ ప్రకటించకుండానే మహిళా బిల్లు ఆమోదించారు.అంటే ఇక్కడ కూడా అగ్రకుల మహిళలకు తద్వారా తిరిగి అగ్రకుల పురుషులకే చట్టాలు చేసే సంపూర్ణ అధికారం ఇవ్వబడుతుంది.ఇక ఏ ఓబీసీ రిజర్వేషన్ ను అయితే బీజేపీ వ్యతిరేకించిందో ఆ బీజేపీ కి కట్టప్పలుగా బీసీ లే ఉండడం శోచనీయం.ఇక వీపీ సింగ్ ధైర్యంగా కల్పించిన బీసీ రిజర్వేషన్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ బీజేపీ కి బలమైన గొంతులుగా ,అంతకంటే బలమైన ఓటు బ్యాంకుగా ఉన్నది బీసీ ప్రభుత్వ ఉద్యోగులే.




# కొత్త కాలనీలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

**- లైన్స్ క్లబ్ మరియు వికాస తరంగిణి వారికి ధన్యవాదాలు తెలిపిన సిపిఎం....**

భద్రాచలం అక్టోబర్ 19(నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా[illegible]:అశోక్ నగర్ కొత్త కాలనీలో ఆదివారం లైన్స్ క్లబ్ భద్రాచలం వికాస తరంగణి సంయుక్తంగా నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసిందని నిరుపేదలు రోజువారి కూలీలు అధికంగా నివాసముండే కొత్త కాలనీలో ఇటువంటి ఉచిత మేఘ వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని లైన్స్ క్లబ్ వికాస తరంగిణి భద్రాచలం శాఖలకు సిపిఐఎం పట్టణ కమిటీ నుండి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు తెలిపారు. వైద్య శిబిరం ముగిసిన అనంతరం వెంకట రామారావు మాట్లాడుతూ డాక్టర్ పిన్నింటి రాజశేఖర్ డాక్టర్ అక్కినేని లోకేష్ డాక్టర్ శ్రీ క్రాంతి, డాక్టర్ తేజశ్రీ లు కొత్త కాలనీ మించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని ఈ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి నాణ్యమైన



మందులను సైతం అందించారని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలతో దినదిన అభివృద్ధి అవుతున్న లైన్స్ క్లబ్ భద్రాచలం మారుమూల కాలనీలలో వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమని వెంకట రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారేలి సంతోష్ కుమార్ జోన్ కన్వీనర్ చాట శ్రీనివాసరావు శాఖ కార్యదర్శి గోవర్ధన ఝాన్సీ ఎర్రంశెట్టి పూర్ణిమ సిహెచ్ రమణ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దారిశెట్టి సతీష్ బాబు తదితరులు పాల్గొని లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అభినందించారు.

# మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ దినోత్సవ కార్యక్రమం

పాలేరు, అక్టోబర్ 19 ( నిజం చెపుతాం న్యూస్ ) మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని సంస్మరణ కమిటీ చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ ఈ సందర్భంగా సద్భావనా అవార్డును బహూకరించి సత్కరించారు. దేశ సమగ్రతను, సమైక్యతను కాపాడటానికి రాజీవ్ గాంధీ త్యాగాలను గుర్తు చేస్తూ, గడిచిన 35 ఏళ్లుగా క్రమం తప్పకుండా సద్భావనా యాత్ర సంస్మరణ కార్యక్రమాన్ని జరుపుతున్న నిర్వాహకులకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాలరావు , ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి , ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు సేవాదళ్ నాయకులు పాల్గొన్నారు.



# దీపావళి వెలుగులు మీ ఇంట ఆనందపు కాంతులను వెదజల్లాలి




జూలూరుపాడు మండల ఎస్సై బాధావత్ రవి
అక్టోబర్ 19నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి
దీపావళి వెలుగులు మీ ఇంట ఆనందపు కాంతులను వెదజల్లాలని కోరుకుంటూఈ దీపావళి పర్వదినాన మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు బాణాసంచా కాల్చే సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తప్పకుండా తీసుకోవాలని కోరుకుంటున్నాను జూలూరుపాడు మండలం పిఎస్ ఎస్సై బాదావత్ రవి
బాణాసంచాలు కాల్చే సమయంలో ముందుగా బకెట్ తో నీళ్ళు సిద్ధంగా ఉంచుకోవాలి ఎందుకంటే కొన్ని సందర్భాల్లో మంటలు వ్యాపించినప్పుడు వాటిని ఆర్పేందుకు నీరు అవసరమౌతుంది మండే పదార్థాలకు దూరంగా బాణాసంచా కాల్చాలి బాణాసంచా కాల్చేటప్పుడు పిల్లలు దూరంగా ఉండేలా చూసుకోవాలి టపాసులు కాల్చేవారు ధరించే దుస్తుల విషయంలో జాగ్రత్తలు పాటించాలి సాధ్యమైనంత వరకు టీ షర్టులు,జీన్స్ వంటి దుస్తులు కాకుండా,వదులుగా ఉండే కాటన్ దుస్తులు వేసుకోవటం మంచిది టపాసులు కాల్చే సమయంలో కళ్ళ అద్దాలు,పాదరక్షలు ధరించాలి ఏమైన గాయాలు అయితే వెంటనే సమీపంలోని వైద్యుల వద్దకు వెళ్ళి చికిత్స పొందాలి ఒకరిని చూసి మరొకరు పోటీపడి బాణాసంచా కాల్చటం అంత మంచిది కాదు కొన్ని సందర్భాల్లో ఇలాంటివే ప్రమాదాలకు కారణంగా మారతాయి మద్యం సేవించి అసలు బాణాసంచా కాల్చరాదు దీపావళి పండుగను పిల్లలు,పెద్దలు, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మండల ప్రజలందరూ ఈ పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని ఆశిస్తున్నాను.

# షూటింగ్ బాల్ లో జాతీయస్థాయి కి ఎంపిక ఊరుకొండ పేట విద్యార్థి సోయల్.



ఊర్కొండ న్యూస్ 19 నిజం చెపుతాం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామానికి చెందిన ఎండి.సోయల్ రాష్ట్రస్థాయిలో తన యొక్క ప్రతిభను కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక అచ్చంపేట సోషల్ వెల్ఫేర్ అకాడమీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. వచ్చేనెల 4 ఉత్తర ప్రదేశ్ లో జరిగే షూటింగ్ బాల్ జాతీయస్థాయిలో పాల్గొంటాడు

# జమ్మిగడ్డ జై జవాన్ పార్క్ లో బెంచీల ఏర్పాటు

**- దాతలను సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 19 ( నిజం చెబుతాం )
డాక్టర్ ఏ.ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ జై జవాన్ కాలనీ పార్క్ లో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన బెంచులను ప్రారంభించి దాతలను సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్క్ ల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సోమ శేఖర్ రెడ్డి మనెమ్మ శ్రీనివాస్ గౌడ్ జై జవాన్ కాలని ప్రెసిడెంట్ తిరుమలయ్య కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి

**- భరత్ నగర్ బురుజు గల్లి రూ.92లక్షలు తో జరుగుతున్న డ్రైనేజ్ నిర్మాణ పనులు**
**- పనులను పరిశీలించిన కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 19 నిజం చెబుతాం
ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ డివిజన్ భరత్ నగర్ బురుజు గల్లి లో రూ. 92 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు డ్రైనేజీలను నిర్మాణాలను పనులను ఆదివారం కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.
డివిజన్ లోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణాలను చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు ఉప్పల్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దుతున్నట్టుగా తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏ ఈ రాజ్ కుమార్ సల్లా ప్రభాకర్ రెడ్డి పాలడుగు లక్ష్మణ్ యేరా శ్రీనివాస్ సోమ బాలమణి మోత్కూరి శ్రీహిత్ బాబీ జిత్తు రెడ్డి కొత్త వంశీ మేకల రామ్ రెడ్డి మేకల మధుసూదన్ రెడ్డి పిన్నిటి భూపాల్ రెడ్డి కొత్త మలేష్ గౌడ్ ధర్మ రెడ్డి దశరత్ కురుమ తమ్మాలి రాజు తమ్మాలి కిషోర్ పుల్ల ప్రభాకర్ గౌండి ప్రశాంత్ రెడ్డి సుడుగు నవీన్ రెడ్డి ముత్తంగరి రామ్ హరి యాదవ్ సోమ మలేష్ అడపా గౌతమ్ బజార్ నవీన్ గౌడ్ ట్రైసిన్ బురుజు రవి , కేమిడి ఇంద్ర తదితరులు పాల్గొన్నారు



# దేశానికి మధిర నియోజకవర్గ మహిళలు ఆదర్శవంతంగా నిలవాలి

**- బోనకల్ లో ఇందిరా మహిళా డెయిరీ పరిశ్రమ ఏర్పాటు**
**- ఇందిరా మహిళా డెయిరీ ద్వారా ఏడాదికి మహిళలు రూ. 1000 కోట్ల సంపాదనే లక్ష్యం**
**- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**





బోనకల్ అక్టోబర్ 19 నిజం చెపుతాం ఇందిరా మహిళ డెయిరీ ద్వారా ఏడాదికి మహిళలు రూ. 1000 కోట్లు సంపాదించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, దేశానికి మధిర నియోజకవర్గ మహిళలు ఆదర్శవంతంగా నిలవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మండల కేంద్రంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో మధిర నియోజకవర్గ సాయి ఇందిరా డెయిరీ మహిళల ముఖాముఖి సమావేశం ఆదివారం జరిగింది. ఈ ముఖాముఖి సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ నా కలల స్వప్నం అన్నారు. 2013లో ప్రారంభమైన ఈ పరిశ్రమ ఆ తర్వాత జరిగిన పరిణామ క్రమంలో ఆగిపోయింది అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రావటంతో ఈ పరిశ్రమ పనులు వేగంగా జరుగుతున్నాయి అన్నారు. ఈ ఏడాది ఈ ఇందిరా డెయిరీ ద్వారా 20,000 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రెండు గేదలు చొప్పున పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలన్నదే తన లక్ష్యం అన్నారు. ఇందిరా డెయిరీ దేశ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలవబోతుందన్నారు. లక్ష గేదెలను లబ్ధిదారులకు పంపిణీ చేసే విధంగా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. గేదెల సంరక్షణ కోసం ప్రత్యేక అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గేదెలకు గడ్డి, దాన పంపిణీ చేసేందుకు యువతీ యువకులకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. వారికి ప్రభుత్వం ద్వారా రుణాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ పరిశ్రమ ఏర్పాటు చేసే వరకు గేదల నుంచి వచ్చిన పాలని ఎవరికైనా అమ్ముకోవచ్చన్నారు. పరిశ్రమ నిర్వహణ కూడా సభ్యులకే అప్పగించనున్నట్లు తెలిపారు. వచ్చిన లాభాలను కూడా లబ్ధిదారులకే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఎటువంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా గేదెల ఎంపిక నుంచి సంరక్షణ వరకు నాలుగు అంచల వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందిరా మహిళ డెయిరీ నుంచి పాలను దేశవ్యాప్తంగా పంపిణీ చేసేందుకు ప్రణాళికల రూపొందిస్తున్నట్లు తెలిపారు. గేదెల సంరక్షణ కోసం మొబైల్ వెటర్నరీ అంబులెన్స్ ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గుజరాత్ లో గల అమూల్ ప్రాజెక్టుకు దీటుగా ఈ ఇందిరా మహిళా డెయిరీ తయారు చేయనున్నట్లు తెలిపారు. గేదెల సంరక్షణ కోసం షెడ్లు, ఆ షెడ్ మీద సోలార్ సిస్టం ఏర్పాటు చేసుకునేందుకు కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టింది అన్నారు. మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గేదలు అందుకున్న మహిళలు తమకు ఎంతో ఆదాయం వస్తుందని చెప్పటం పట్ల తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కలెక్టర్ పి శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, రాష్ట్ర హస్తకళల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిఆర్డిఓ ఆర్ సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో గరిడి నరసింహారావు, మధిర, చింతకాని వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్లు బండారు నరసింహారావు, అంబటి వెంకటేశ్వరరావు, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు, మండల తహసిల్దార్ మద్దెల రమాదేవి, ఎంపీడీవో రురావత్ రమాదేవి, వివిధ మండలాల ఏపిఎంలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాణసంచా షాపు పర్మిషన్ ఒకచోట -పెట్టింది ప్రభుత్వ కాలేజీ స్థలంలో

**- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెట్టిన అక్రమ బాణసంచా షాపు**
**- ఫోటోలు తీసిన జర్నలిస్టులపై షాపు యజమాని మోర్ల వంశీకృష్ణ వీరంగం**
**- నా ఇష్టం నేను ఎక్కడైనా పెడతా ఏం చేసుకుంటారో చేసుకోండి...**
**- నడిరోడ్డుపై జర్నలిస్టులపై వీరంగం..**
**- నేను లా చదివా - నాకు అన్నీ తెలుసు అంటూ...**



–బోనకల్ అక్టోబర్ 19 నిజం చెపుతాం
బాణసంచా షాపు కోసం పర్మిషన్ ఒకచోట తీసుకొని అందుకు విరుద్ధంగా బోనకల్ ప్రభుత్వం జూనియర్ కళాశాలలో బాణసంచా షాపు ఆదివారం ఉదయం వెలిసింది. దీంతో జర్నలిస్టులు బాణసంచా షాపు ఫోటోలు తీసుకొని వెళ్లారు. సుమారు పావుగంట తర్వాత ఆ షాపు నాది అంటూ బోనకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, నేను లా చదివా అంటూ జర్నలిస్టుల వద్దకు వెళ్లి నడిరోడ్డుపై మోర్ల వంశీకృష్ణ వీరంగం సృష్టించిన సంఘటన మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయము వద్ద ఆదివారం జరిగింది.

**వివరాలు ఇలా ఉన్నాయి..**

బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఓ బాణసంచా షాపు ఆదివారం వెలిసింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీ కార్యాలయం అధికారులు అనుమతి ఇచ్చిన చోటే బాణసంచా షాపు నిబంధనల ప్రకారం పెట్టుకోవాలి. కానీ బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఓ బానిసంచాయ షాపు ఆదివారం ఉదయం వెలిసింది. దీంతో జర్నలిస్టులు ఫోటోలు తీసుకొని వెళ్లారు. పావుగంట తర్వాత ఆ షాపు నాదేనని ఫోటోలు ఎందుకు తీసావ్ అంటూ ఫోటోలు వెంటనే డిలీట్ చేయాలంటూ లేకపోతే నీ అంతు చూస్తానంటూ జర్నలిస్టులపై మోర్ల వశీకృష్ణ వీరంగం వేశాడు. బాణసంచా షాపు నిబంధన ప్రకారం ప్రభుత్వ స్థలంలో ఉండకూడదని అందువలనే తాము ఫోటోలు తీశామని జర్నలిస్టులు చెబుతున్న వినిపించుకోకుండా నా ఇష్టం వచ్చిన చోట పెట్టుకుంటా మీరు ఎవరూ ఫోటోలు తీయటానికి అంటూ దౌర్జన్యానికి దిగాడు. నేనెవరో తెలుసా అంటూ జర్నలిస్టులపై వంశీకృష్ణ వీరంగం వేయటంతో అక్కడే ఉన్న కొంతమంది ఆశ్చర్యానికి గురయ్యారు. అది ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్థలం కాదు, అది కాలేజీ స్థలం అని చూపించు అంటూ వీరంగం వేశాడు. నేను లా చదివా, నేను కోర్టులోనే తేల్చుకుంటా అంటూ వంశీకృష్ణ సైకో లా ప్రవర్తించాడు. అక్కడే ఉన్న కొంతమంది ఏమి జరుగుతుందోనని ఆందోళనకు గురయ్యారు. నేను అందరికీ డబ్బులు ఇచ్చానని,ఇక్కడే షాపు ఉంచుతానని నన్ను ఎవరూ ఏమీ చేయలేరు అటూ అసభ్య పదజాలంతో దూషణలకు దిగాడు. అధికార పార్టీ చెందిన వ్యక్తి అని అహంకారంతోనే వృత్తి నిర్వహణలో భాగంగా ఫోటోలు తీసుకొని వెళ్ళిపోయినా జర్నలిస్టులపై ఆ తర్వాత జర్నలిస్టుల వద్దకు వెళ్లి వంశీకృష్ణ వీరంగం సృష్టించడం మండల కేంద్రంలో చర్చనీయాంసముగా మారింది.

బోనకల్ – ఖమ్మం ప్రధాన రహదారిని ఆనుకొని నిత్యం వేలాదిమంది ప్రయాణికులు వెళ్లే మార్గంలో అత్యంత ప్రమాదకరంగా బాణసంచా షాపు పెట్టి వంశీకృష్ణ వీరంగం సృష్టించడం పట్ల ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండిస్తున్నారు. నిత్యం ప్రయాణికులు, ప్రజలతో రద్దీగా ఉండే నడిరోడ్డు పక్కన అక్రమంగా అనుమతులు లేకుండా బాణసంచా షాపు పెట్టడమే కాక ఫోటోలు తీసిన జర్నలిస్టులను బెదిరిస్తూ దౌర్జన్యానికి పాల్పడటం ఆందోళనకారంగా మారింది. కేవలం అధికార పార్టీ అని అహంకారంతోనే వంశీకృష్ణ నడిరోడ్డుపై జర్నలిస్టులపై వీరంగం సృష్టించాడని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తప్పుడు మార్గంలో ప్రమాదకరమైన బాణాసంచా షాపు పెట్టి విలేకరులపై వీరంగానికి పాల్పడిన వంశీకృష్ణ తీరుపై మండల జర్నలిస్టులు తీవ్రంగా ఖండిస్తున్నారు.

**కాలేజీ స్థలంలో బాణసంచా షాప్ కి అనుమతి ఇవ్వలేదు: పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి..**

మోర్ల వంశీకృష్ణకు స్థానిక సాయిబాబా గుడి ఎదురుగా గల వెంచర్ల లో అనుమతి ఇచ్చామని, బోనకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలంలో అనుమతి ఇవ్వలేదని బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి తెలిపారు. అనుమతి లేకుండా ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్థలంలో పెట్టిన షాపుని అక్కడ నుంచి తొలగిస్తామని తెలిపారు. అదేవిధంగా అనుమతి తీసుకొన్న స్థలంలోనే బాణసంచా షాపు పెట్టుకోవాలని షాప్ యజమానులకు ఆమె సూచించారు. అనుమతులు లేని చోట నుంచి షాపులను తరలిస్తామని తెలిపారు.

# హోమియోపతి ఎక్స్పో2025 విజయవంతం

**- రామంతపూర్ హోమియోపతి కాలేజీలో 17 18 తేదీలలో నిర్వహించిన ఎక్స్పో**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 19 నిజం చెబుతాం హోమియోపతి కళాశాలలో గత రెండు రోజులుగా నిర్వహించడం హోమియోపతి ఎక్స్పో 2025 కార్యక్రమం విజయవంతంగా ముగిసింది ఈ కార్యక్రమానికి ఆయుష్ అడిషనల్ డైరెక్టర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లింగరాజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి డాక్టర్ కే కృష్ణమూర్తి ప్రోగ్రాం ఇన్చార్జి డాక్టర్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు, 17 18 తేదీలలో ఏర్పాటుచేసిన ఎక్స్పోలో వైద్య శిక్షణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు వివిధ వనరుల గురించి మందులు ఎలా తయారు చేస్తారనే విషయంపై అవగాహన కల్పించినట్టు తెలిపారు ఉచిత వైద్య శిబిరాలతో పాటు కళాశాలలోని హెచ్ఐవి పరిశోధన కేంద్రంలో జరుగుతున్న పరీక్షల గురించి వివరించామని చెప్పారు ఉదయము 9:30 నుంచి సాయంత్రం 5:00 వరకు ప్రదర్శనలు నిర్వహించామన్నారు హోమియోపతి కళాశాలలో సుమారు 80 పడకల ఆసుపత్రి ఉందని వివిధ రోగాలకు ఉచితంగా మందులు అందజేస్తున్నామని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలను వివిధ పాఠశాలల విద్యార్థులు తిలకించి ఆనందం వ్యక్తం చేశారు అన్నారు మానవ శరీరంలో ఉన్న అవయవాలను తెలిపే విధంగా ప్రదర్శనలను నిర్వహించమన్నారు రెండు రోజులపాటు




నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 4000 మంది విద్యార్థులు పాల్గొన్నట్టుగా చెప్పారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రొఫెసర్లు పాల్గొన్నట్టుగా డాక్టర్ లింగరాజు తెలిపారు

# నవోదయ నగర్ బస్తీ సంక్షేమ సంఘం కమాన్ నిర్మాణం

**- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 19 నిజం చెబుతాం మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని నవోదయ నగర్ బస్తీకి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బస్తీ యొక్క కమాన్ నిర్మాణం చేయుటకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేసి పలుగు చేతబట్టి పునాది పనులు ప్రారంభించారు. సంక్షేమ సంఘం వారు ఈ కార్యక్రమం బస్తీ కోసం చేపట్టారని, మంచి శుభ పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు పోలేపాక అంజయ్య, బీజేపీ డివిజన్ అధ్యక్షులు మునుగంటి రాంప్రదీప్, బస్తీ అధ్యక్షులు సింగపాక లింగం, తాళ్లపల్లి లింగం, కొయ్యడ జైపాల్, జమలయ్య, అనోక్, నాగరాజు మహిళా నాయకులు భాగ్యమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

